శని వారం
6-1-2024
సంపుటి - 09,
సంచిక - 424
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra P

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# రెండో రోజూ బిజీగా సిఎం రేవంత్ రెడ్డి

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ

**న్యూఢిల్లీ, జనవరి 5 (సమ సమాజం):** ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి రెండో రోజు బిజీగా పర్యటన కొనసాగుతోంది. యూపీఎస్ సీ ఛైర్మన్ మనోజ్ సోనీతో భేటీ అయ్యారు. రేవంత్ తో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి , మరో ఇద్దరు ఐఏఎస్‌లు ఉన్నారు. యూపిపిఎస్సీ పనితీరు పరిశీలన, పరీక్షల నిర్వహణతో పాటు ఇతర అంశాలపై అధ్యయనం చేస్తున్నారు. అధికారంలోకి రాగానే టీఎస్ పీఎస్ సీని ప్రక్షాళన చేస్తామన్న రేవంత్..ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే టీఎస్ పీఎస్ సీ బోర్డులోని చాలా మంది అధికారులు రాజీనామా చేశారు. కేరళలో ఇప్పటికే పర్యటించి...అక్కడి సర్వీస్ కమిషన్ పనితీరును పరిశీలించింది అధికారుల బృంద పరిశీలించింది. ఈ క్రమంలోనే యూపీఎస్సీ ఛైర్మన్‌తో చర్చించిట్లు సమాచారం. యూపిపిఎస్స తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పటిష్టం చేయాలని సిఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. గురువారం ఏఐసీసీ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు ముగ్గురు కేంద్ర మంత్రులను ఆయన కలిశారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయడం లక్ష్యంగా ఆయన ప్రభుత్వ చర్యలను వేగవంతం చేశారు. ఉదయం 11 గంటలకు యూపీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ మనోజ్ సోనీని రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మరికొందరు ఉన్నతాధికారులు కలిశారు. యూపీఎస్సీ పనితీరు పరిశీలించి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ ఇతర అంశాలను సీఎం రేవంత్ రెడ్డి, అధికారులు అధ్యయనం చేస్తున్నారు.



### ఆర్థికంగా చితికిపోయాం..ఆదుకోండి

#### నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి

#### యూపిపిఎస్సీ ఛైర్మన్ మనోజ్ సోనీతో భేటీ

**న్యూఢిల్లీ, జనవరి 5 (సమ సమాజం):** ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం రెండురోజుల పర్యటన ముగిసింది. ఏఐసీసీ నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల సన్నాహక భేటీలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన రేవంత్, ఉత్తమ్.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరీ, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌లతో విడివిడిగా భేటీ అయ్యారు. శుక్రవారం రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో సమావేశమయ్యారు. రక్షణ శాఖ భూములు, కంటోన్మెంట్ సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. సుమారు గంట పాటు సమావేశం కొనసాగింది. కేంద్ర నుంచి బీఆర్జీఎఫ్ కింద రావలసిన రూ.1800 కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వాలని వినతించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయిన విషయాన్ని ఆర్థికమంత్రి దృష్టికి తీసుకువచ్చిన సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్.. రాష్ట్రానికి తగిన ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# హైకోర్టు కొత్త భవనం కోసం వందెకరాలు

## జివో జారీ చేసిన రేవంత్ ప్రభుత్వం



**హైదరాబాద్, జనవరి 5 (సమ సమాజం):** తెలంగాణ కొత్త హైకోర్టు భవనానికి 100 ఎకరాల్లో భూమి కేటాయింపు జరిగింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్, ప్రేమావతిపేటలోని స్థలం మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో 55 జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఆదేశాలిచ్చింది. గత నెలలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు ఎంసీహెచ్‌ఆర్డీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ప్రస్తుత భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్తది నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే నూతన హైకోర్టు నిర్మాణానికి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# ఢిల్లీలోనే మకాం వేసిన షర్మిల

### కెసి వేణుగోపాల్, ఖర్గేలతో విడివిడిగా భేటీ



**న్యూఢిల్లీ, జనవరి 5 (సమ సమాజం):** కాంగ్రెస్ పార్టీలో చేరిన షర్మిల ఢిల్లీలోనే ఉంటూ అక్కడి అగ్ర నేతలందరితో భేటి అవుతున్నారు. శుక్రవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వైఎస్ షర్మిలా రెడ్డి సమావేశమ య్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సమావేశంలో మాణిక్కం ఠాగూర్ కూడా పాల్గొన్నారు. ఉదయం కేసీ వేణుగోపాల్‌ను షర్మిలారెడ్డి కలిశారు. ఆమె తన రోల్ ఏమిటో తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారన్నదానిపై ఆసక్తిగా ఉన్నారు. మరోవైపు ఎపిలోనూ ఆమె రాకకోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే మంగళగిరి ఎమ్మెల్యే ఆల్ల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ లో చేరేందుకు సిద్దమని ప్రకటించారు. కాంగ్రెస్ దేశంలో

# ప్రజావాణిలో సమస్యల వెల్లువ



మాజీమంత్రి, ఎమ్మెల్యలే భూకబ్జాలపై ఫిర్యాదులు ● మల్లారెడ్డి, ఎమ్మెల్యేలపై చర్యలకు డిమాండ్

**హైదరాబాద్,జనవరి 5 (సమ సమాజం):** ప్రజావాణిలో ఎమమెల్యేలు, నాటి మంత్రుల భూ కబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో దానం నాగేందర్, మాజీమంత్రి మల్లారెడ్డిలు కబ్జాలకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. జ్యోతిరావు పూలే ప్రజాభవన్ ముందు మాజీ మంత్రి మల్లారెడ్డి బాధితులు ఆందోళన చేశారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లిలో సర్వేనెంబర్ 648/650లోని తమ భూములను మల్లారెడ్డి కబ్జా చేశారంటూ ఆరోపించారు. ప్రజావాణిలో తమ సమస్య విన్నవించేందుకు 600 మందికి పైగా బాధితులు వచ్చారు. శ్రీ మల్లికార్జున నగర్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీలోని తమ భూములను మల్లారెడ్డి అప్పటి తన అధికారాన్ని ఉపయోగించి కబ్జా చేసారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని కోరారు. మల్లారెడ్డి నుంచి తమ భూములను కాపాడాలంటూ నినాదాలు చేశారు. మరో వైపు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నుంచి తమ ప్లాట్లను కాపాడాలంటూ కాప్రా కృష్ణా నగర్ ప్లాట్ ఓనర్స్ నిరసన చేపట్టారు. కాప్రా సర్వేనెంబర్ 647/1, 648/ 654లో భూమిని మంచిర్యాల ఎమ్మెల్యే కబ్జా చేశారంటూ ధర్నాకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. కాగా, ప్రజావాణికి భారీ స్పందన వస్తుంది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రజావాణికి భారీగా జనం 3వ పేజీలో...

### భారత క్రికెట్ ను విశ్వవిజేతగా నిలిపిన యోధుడు

నేడు కపిల్ దేవ్ జన్మదినం



**న్యూఢిల్లీ, జనవరి 5 (సమ సమాజం):** కపిల్ దేవ్ రాంలాల్ నిఖంజ్ భారతదేశపు ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు. 1959, జనవరి 6న ఛండీగఢ్లో జన్మించిన కపిల్ దేవ్ భారత క్రికెట్ జట్టుకు ఎనలేని సేవలందించి దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యున్నత ఆల్‌రౌండర్‌లలో ఒకడిగా పేరుసంపాదించాడు. 2002లో వి÷-డజెన్ పత్రికచే 20 వ శతాబ్దపు మేటి భారతీయ క్రికెటర్‌గా గుర్తింపు పొందినాడు. 1983లో సారథ్యం 3వ పేజీలో...

# కాంగ్రెస్‌ను బద్నామ్ చేసే కుట్ర

బిఆర్ఎస్ 420 బుక్‌లెట్‌పై విహెచ్ ఆగ్రహం



**హైదరాబాద్,జనవరి 5 (సమ సమాజం):** బీఆర్ఎస్ నేతలకు పనిలేక 420 బుక్ లెట్‌తో కాంగ్రెస్ పార్టీని బద్నామ్ చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 3వ పేజీలో...

# కన్న తండ్రే కాలనాగులా కాటేశాడు

## నమ్మకంతో బయటకు వెళితే మరిన్ని బాధలు

### పలుమార్లు అత్యాచారానికి గురైన బాలిక

### పోలీసులకు ఫిర్యాదుతో కేసు నమోదు

**హైదరాబాద్,జనవరి 5 (సమ సమాజం):** కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే ఆ యువతి పాలిట మృగాడయ్యాడు. లైంగికంగా వేధిస్తూ పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికీ చెప్పొద్దని బెదిరించాడు. చివరికి భరించలేని బాధితురాలు, అమ్మా.. నన్ను నాన్న ఇలా చేస్తున్నాడంటూ తల్లికి చెప్పినా ఆమె పట్టించుకోలేదు. తండ్రిపై లేనిపోనివి చెప్పొద్దంటూ మందలించింది. ఇక దిక్కు తోచని స్థితిలో తండ్రి బారి నుంచి తప్పించుకునేందుకు ఆమె బయటకు రాగా.. అక్కడ కూడా మరో మృగాడు వేటాడాడు. తండ్రి నుంచి తప్పించుకునేందుకు ఆమె వేసిన అడుగులు మరింత ప్రమాదంలోకి నెట్టేశాయి. రైలులో పరిచయమైన ఓ యువకుడితో ప్రేమాయణం సాగినా, ఉపాధి ఆశతో మరో యువకుడి వెంట వెళ్లి మోసపోయింది. హైదరాబాద్ జీడిమెట్ల పరిధిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బీహార్ కు చెందిన ఓ కుటుంబం ఉపాధి కోసం వలస వచ్చి కుత్బుల్లాపూర్ లో నివాసం ఉంటున్నారు. వారికి ముగ్గురు పిల్లలు. కుమార్తె (18) తొమ్మిదో తరగతి వరకూ చదువుకుంది. కుటుంబీకులు కరోనా కారణంగా చదువు మాన్పించడంతో ప్రస్తుతం ఆమె ఇంటి వద్దే ఉంటోంది. ఈ క్రమంలో కొంతకాలంగా తండ్రి లైంగికంగా వేధించడం ప్రారంభించాడు. పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికీ చెప్పొద్దంటూ కుమార్తెను బెదిరించాడు. అయితే, తండ్రి ఇలా చేస్తున్నాడంటూ కుమార్తె తన తల్లికి చెప్పగా ఆమె



పట్టించుకోలేదు. తండ్రిపై లేనిపోనివి చెప్పొద్దంటూ కట్టడి చేసింది. దీంతో తండ్రి బారి నుంచి బయటపడాలని ఆమె అనుకుంది. గతేడాది దీపావళికి వీరి కుటుంబం బీహార్ నుంచి నగరానికి రైలులో వస్తున్న సమయంలో అదే రాష్ట్రానికి చెందిన సంతోష్ అనే యువకుడితో రైలులో ఆమెకు పరిచయం ఏర్పడింది. అదే సమయంలో ఇద్దరూ తమ సోషల్ మీడియా అకౌంట్ల వివరాలను షేర్ చేసుకున్నారు. ఇక అప్పటి నుంచి ఇద్దరూ ఇన్ స్టాలో చాట్ చేసుకునేవారు. ఈ క్రమంలోనే అతను బడంగ్ పేట గాంధీనగర్ లో ఉన్నట్లు చెప్పాడు. పరిచయం కాస్త ప్రేమగా మారగా.. గత నెల 26న సంతోష్ కలవాలని కోరడంతో సదరు యువతి సికింద్రాబాద్ వెళ్లింది. చెప్పకుండా బయటకు వెళ్లినందుకు తనను కొడతారనే భయంతో ఆమె మళ్లీ తిరిగి సికింద్రాబాద్ స్టేషన్ కే వెళ్లిపోయింది. అక్కడ రవి అనే వ్యక్తి ఫోన్ తీసుకుని సంతోష్ కు కాల్ చేసింది. సంతోష్ ఆమెను తన ఇంటికి రమ్మని పిలిచాడు. రవి సాయంతో అతని ఇంటికి వెళ్లగా.. మరుసటి రోజు ఆమెను తన ఇంటికి వెళ్లిపోవాలని సంతోష్ చెప్పాడు. దీంతో వెంట వచ్చిన రవిని తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని యువతి అడిగింది. అతను సరేనంటూ అమీన్ పూర్ లోని తన గదికి తీసుకెళ్లాడు. రెండు రోజులు అక్కడే ఉన్న ఆమెపై గత నెల 29న మద్యం మత్తులో రవి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అక్కడి నుంచి తప్పించుకున్న బాధితురాలు మరుసటి రోజు కుటుంబీకులకు ఫోన్ చేసి సికింద్రాబాద్ స్టేషన్ కు రావాలని చెప్పింది. వారు అక్కడికి చేరుకున్న తర్వాత జరిగిన విషయాన్ని వివరించింది. దీంతోయువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు యువతిని ఆరా తీయగా.. రవితో పాటు తన తండ్రి చేసిన అఘాయిత్యంపై పోలీసులకు వివరించింది. దీంతో పోలీసులు రవితో పాటు బాధితురాలి తండ్రిపై కూడా అత్యాచారం కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ స్పెక్టర్ పవన్ తెలిపారు.

# షర్మిల రాకతో వేడెక్కనున్న ఎపి

### మారనున్న రాజకీయ సమీకరణాలు● కాంగ్రెస్‌కు కలిసి వస్తుందన్న ప్రచారం




**విజయవాడ,జనవరి 5 (సమ సమాజం):** ఎపి రాజకీయాలు వేడెక్కాయి. అనూహ్య మలుపులు తిరగబోతున్నాయి. షర్మిల రాకతో ఇక తమకు అంతా సానుకూలమే అన్న ధోరణిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. అన్నత జగన్ వదిలిన బాణాం ఇప్పుడు బూమరాంగ్ అవుతోంది. ఈ బాణం అన్నను దెబ్బతీయడానికా లేక..టిడిపి, జనసేన, బిజెపిలను దెబ్బతీయడానికా అన్నది ప్రజల చేతుల్లో ఉంది. షర్మిలను ఎపి కాంగ్రెస్ రాజకీయాల్లో దింపేది లేనిదీ ఇంకా స్పష్టం చేయలేదు. అయితే తెలంగాణలో ఆమెతో పనిలేదు. తనవల్లనే తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిందని షర్మిల చెప్పుకోవడం కూడా అతిశయం తప్ప మరోటి కాదు. ఢిల్లీలో ఓ వైపు షర్మిల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సమయంలోనే..ఎపి సిఎం జగన్ తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శ పేరుతో కలిసి చర్చించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సంక్షేమమే ఎజెండాగా ప్రజల్లోకి వెళ్లిన వైఎస్ జగన్ తను ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రతీ వాగ్దానాన్ని నెరవేర్చానని పదే పదే చెబుతూనే వస్తున్నారు. ఆ నమ్మకంతోనే వైనాట్ 175 అంటూ ..ఎన్నికలకు వెళ్లడానికి సిద్దంగా ఉన్నారు. సిట్టింగ్‌లను మార్చేయటం, వారసులకు టికెట్లు ఇవ్వటం వంటివన్నీ చేస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో షర్మిల కాంగ్రెస్‌లో చేరి రాజకీయాల్లోనే సంచలనంగా మారనుంది. ఇది రెండోసారి అధికారంలోకి రావాలను కుంటున్న జగన్ ఆశయానికి దెబ్బగానే పరిగణించాలి. జగనన్న వదిలిన బాణంగా ఆ పార్టీ అధికారంలోకి రావటానికి సాయపడిన సొంత రక్తమే ఇప్పుడు బాకులా మారి విజయానికి అడ్డుపడనుందా.. అన్న చర్చ ఇప్పుడు ఎపి రాజకీయాల్లో సాగుతోంది. నిన్నమొన్నటి దాకా తెలంగాణ బిడ్డను అని బలంగా చెప్పిన వైఎస్ షర్మిల ఇప్పుడు శరవేగంగా ఏపీ పాలిటిక్స్ వైపు కదులుతున్నారు. అది కూడా అధికారంలో ఉన్న తన అన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా ఢీకొనబోతున్నారు. రాజకీయాల్లో బంధుత్వాలకు తావులేదని మంత్రి పెద్దిరెడ్డి ప్రకటించారు. ఏ పార్టీతో అవమానాల పాలుపడ్డానని.. తమపై కక్షసాధించారని వైఎస్సార్ సెంటిమెంట్‌తో కాంగ్రెస్ నుంచి జగన్ బయటకు వచ్చారో ఇప్పుడు అదే పార్టీలోకి షర్మిల వెళ్తున్నార. ఢిల్లీ వెళ్లి రాహుల్, సోనియా గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతుండటం కచ్చితంగా జగన్‌కు మింగుడుపడని వ్యవహారమే. జగన్ జైలులో ఉన్నప్పుడు 2014కి ముందు వైసీపీ బాధ్యతలను భుజాన మోస్తూ సుదీర్ఘ పాదయాత్ర చేశారు షర్మిల. 2014 ఎన్నికల్లో టీడీపీని ఓడించాలని విస్తృతంగా ప్రజల్లో తిరుగుతూ పోరాడారు. కానీ టీడీపీ అధికారం కైవసం చేసుకోవటం, ఈలోగా జగన్‌కు బెయిల్ రావటంతో షర్మిల మెల్లగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరమయ్యారు. తిరిగి 2019 ఎన్నికల టైమ్‌లో యాక్టివేట్ అయ్యారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా బైబై బాబు అనే నినాదంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లారు. వైసీపీ 151సీట్లతో అఖండమైన విజయాన్ని సాధించింది. తన కష్టాన్ని అన్నగుర్తించి పార్టీలో కీలకపదవి అప్పగిస్తారని షర్మిల.. భావించగా అది జరగలేదు. ఈలోగా జరిగిన వేర్వేరు పరిణామాలతో షర్మిల ఏపీ నుంచి బయటకు వచ్చి తెలంగాణలో వైఎస్సాఆర్ పేరు మీద వైఎస్సార్ తెలంగాణపార్టీని స్థాపించారు. తెలంగాణలో కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజావ్యతిరేకతను ఏకం చేస్తూ అనేక ఆందోళనలు, దీక్షలు చేశారు. తీరా ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయలేక అలా అని పొత్తూ పొట్టుకోలేక బయట నుంచి సపోర్ట్ చేశారు. ఎన్నికల పోటీ నుంచి తప్పుకొని సంచలన నిర్ణయం తీసుకున్నారు. అప్పుడే షర్మిల కాంగ్రెస్ చేరతారనే ప్రచారం జరిగినా అది కాస్త ఆలస్యమై ఆఖరకు ఏపీ వైపు తిరిగింది. ఇప్పుడు షర్మిల కాంగ్రెస్‌లో తన అనుచరులతో కలిసి చేరారు. షర్మిలకు ఏపీసీసీ చీఫ్ పదవి ఇస్తారని..ఎన్నికలకు వైఎస్సాఆర్ సెంటిమెంట్ తో షర్మిల కాంగ్రెస్ ను ఏపీలో లీడ్ చేస్తారని ఊహాగానాలు నడుస్తున్నాయి. వైఎస్ సెంటిమెంట్, క్రిస్టియన్ ఓట్ బ్యాంకు షర్మిల ప్రభావితం చేస్తారని అది ఆ వైసీపీకి ఎదురుదెబ్బ కాగలదని అనుకుంటున్నదే. మరికొంత మంది మాత్రం సెంట్రల్ లెవల్లో షర్మిల సేవలను వినియోగించుకోవాలని భావిస్తోందని అంటున్నారు. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణమే ఇప్పుడు అన్న రాజకీయానికి అడ్డుపడుతుందా అనే చర్చ సాగుతోంది. ఈ ఎత్తుగడలు ఫలించి కాంగ్రెస్ ఎపిలో లబ్దిపొందుతుందా అన్నది చూడాలి.

## బిఆర్ఎస్ రద్దు చేయాలనడం దుర్మార్గం

### హామీలు అమలు చేయండని జగదీశ్ రెడ్డి డిమాండ్



**హైదరాబాద్,జనవరి 5 (సమ సమాజం):** తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగితే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేయమనడం కాంగ్రెస్ కు సబబు కాదని, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ..కాంగ్రెస్ పార్టీ నేతల తీరును ఎండగట్టారు. బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తే తమని ప్రశ్నించేవారు ఉండరనేదే వారి ఉద్దేశంలో ఉందని ఆరోపించారు. తాము 420 గాళ్లమని వాళ్లకు వాళ్లే చెప్పుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారం ఉందన్నారు. వాళ్ల దొంగతనాన్ని వాళ్లే బయట పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పరిపాలనపై ప్రజల్లో చర్చ మొదలైందని, ఇది కేవలం ఆరంభం మాత్రమే అన్నారు. పథకాల అమలుకు ప్రభుత్వంగా సమయం తీసుకుంటే తప్పులేదు కానీ,÷–రజలను ఎక్కువ కాలం మోసం చేయాలని చూస్తే సాధ్యం కాదన్నారు. తెలిసీ, తెలియక ఇచ్చిన హామీలు కాంగ్రెస్ పార్టీకి గుదిబండలా మారాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అక్షరాల 420 ఉన్నాయన్న ఆయన ఆ హామీలను ప్రజలకు చెప్పే బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉందన్నారు. పరిపాలన చేతకాకపోతే అనుభవజ్ఞుల సహాయం తీసుకొని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చాలని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి భయం మొదలైందన్నారు. ప్రభుత్వం నడపలేని అయోమయంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తింపు రద్దు చేయాలని పిచ్చిపిచ్చి ఉత్తరాలు రాస్తున్నారన్నారు.అధీకారంలోకి వచ్చేది నమ్మకం లేక ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చారని ముందే చెప్పామన్నారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తింపు రద్దు చేయడం కాదు హామీలు అమలు చేయకపోతే ప్రజలు కాంగ్రెస్‌ను రద్దు చేస్తారని హెచ్చరించారు. 200 యూనిట్లు ఉచితమని ముక్కుపిండి బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తింపు రద్దు చేయడం ఎవ్వరి వల్ల సాధ్యం కాదని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.

# అర్హులు ఎవ్వరూ సంక్షేమాన్ని మిస్ కావద్దు

### ప్రజలకు తోడుగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్ల జమ

### బటన్ నొక్కి విడుదల చేసిన సిఎం జగన్



**అమరావతి,జనవరి 5 (సమ సమాజం):** అర్హత ఉన్న ఏ లబ్దిదారు కూడా సంక్షేమ పథకాలను మిస్ కాకుండా చూడాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మన ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా నిలబడుతుందని, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారికి పథకాన్ని వర్తింపచేయాలనే తలంపుతోనే ఈ మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ది అందనివారికి మరో అవకాశమిస్తూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. గత ఆగస్టు 2023 నుండి డిసెంబర్ 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలు అందనివారికి నిధులను సిఎం జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ లబ్దిదారులెవ్వరూ సంక్షేమ పథకాలు మిస్ కాకూడదన్నారు. అర్హత ఉండి సాంకేతిక కారణాలతో లబ్ది అందనివారికి నగదు జమ చేస్తున్నామని తెలిపారు. 68,990 మందికి రూ. 97.76 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. ప్రతి 6 నెలలకోసారి ఈ నిధుల విడుదల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. గత 55 నెలల్లో డీబీటీ ద్వారా రూ. 2,46,551 కోట్లు అందించామన్నారు. వలంటీర్లు స్వయంగా వెళ్లి లబ్దిదారులతో దరఖాస్తులు పెట్టించాలని సిఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం వ్యాప్తంగా పలువురు లబ్దిదారులతో సీఎం వైఎస్ జగన్ మాట్లాడారు. అర్హత ఉన్న ఏ లబ్దిదారు కూడా సంక్షేమ పథకాలను మిస్ కాకుండా చూడాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మన ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా నిలబడుతుందని, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారికి పథకాన్ని వర్తింప చేయాలనే తలంపుతోనే ఈ మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. ఈ కార్యక్రమం ద్వారా 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను సీఎం జగన్ జమ చేశారు. ఇలా ఏటా రెండు పర్యాయాలు.. జనవరి–జూన్ మధ్య అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణంతోనైనా మిగిలిపోయిన వారికి జూన్–జూలైలోను.. అలాగే, జూలై నుంచి డిసెంబర్ వరకు మిగిలిపోయిన వారికి డిసెంబర్–జనవరిలో సాయం అందిస్తున్న విషయం తెలిసిందే.ఈరోజు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం జరుగుతోంది. నా దగ్గర నుంచి మొదలు పెడితే కలెక్టర్లు, కింది స్థాయిలో సచివాలయం వరకు ప్రతి ఒక్కరికీ ఇదొక పెద్ద సంతృప్తినిచ్చే కార్యక్రమం.ఎవరికైనా ఎప్పుడైనా ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం దాన్ని పరిష్కరించడం కోసం వారి తరఫున, మంచి సేవకుడిగా ప్రభుత్వం ఉందని భరోసా కల్పించే కార్యక్రమం. ఎవరైనా ఏ కారణం చేతనైనా పొరపాటున ఏ పథకం అయినా అందకపోతే, అర్హత ఉండి కూడా పథకం అందకపోయిన పరిస్థితి వచ్చినప్పుడు స్కీమ్ అయిపోయిన తర్వాత నెల సమయం ఇచ్చి అప్లికేషన్ పెట్టించి, వెరిఫికేషన్ చేయించి ఆ లబ్దిదారుడికి మంచి జరిగిస్తూ నష్టపోకుండా లబ్దిని అందజేసే ఒక మంచి కార్యక్రమం అని అన్నారు. 2021 డిసెంబర్‌లో ఈ కార్యక్రమం మొదలు పెట్టి ప్రతి ఆరు నెలలకోసారి చేస్తున్నాం. ఈరోజు ఐదోసారి చేస్తున్నాం. అర్హత ఉండి ఏ కారణం చేతనైనా లబ్ది పొందని వారికి మళ్లీ తోడుగా ఉంటూ నిలబడుతూ దాదాపు రూ.1,700 కోట్లు వారికి అందజేసే కార్యక్రమం. ఈరోజు దాదాపు వివిధ పథకాలకు సంబంధించి 68,990 మందికి వివిధ పథకాల ద్వారా లబ్దిని వారికి మళ్లీ అందజేస్తూ రూ.98 కోట్లకు సంబంధించిన మొత్తాన్ని వాళ్ల బ్యాంకు ఖాతాల్లో అందేట్టుగా చేస్తున్నాం. అమ్మ ఒడి అనే కార్యక్రమం ద్వారా ఇంతకు ముందు పథకం తీసుకొచ్చినప్పుడు 42.62 లక్షల మంది అర్హత పొందారు. డబ్బులు ఖాతాల్లో పడ్డాయి. మిస్ ఔట్ అయిపోయిన 40,616 మంది ఉంటే వారికి కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవడం, వెరిఫికేషన్ పూర్తి కావడం వారికి మళ్లీ వెనక్కి వచ్చేట్టుగా చేస్తున్నాం. జగనన్న చేదోడులో అప్పట్లో 3.25 లక్షల మందికి మంచి జరిగింది. ఇప్పుడు 15 వేల మంది మిస్ ఔట్ అయిన వారికి ఇస్తున్నాం. ఈబీసీ నేస్తం ద్వారా 4.40 లక్షల మందికి మంచి జరిగింది. ఇప్పుడు 4,180 మందికి లబ్ది జరిగిస్తున్నాం. వైఎస్సార్ వాహన మిత్ర ద్వారా 2.80 లక్షల మందికి మంచి జరిగింది. ఇప్పుడు మళ్లీ 3,030 మందికి ఈరోజు మంచి జరగబోతోంది. మత్స్యకార భరోసా కింద అప్పట్లో 1.20 లక్షల మందికి మంచి జరిగితే ఈరోజు మరో 2 వేల మందికి మంచి జరిగిస్తున్నాం. కళ్యాణమస్తు, షాదీతోఫా ద్వారా అప్పట్లో 29,934 మందికి మంచి జరిగితే 1,912 మందికి మిగిలిపోయిన వారికి మళ్లీ ఈరోజు మంచి జరిగిస్తున్నాం. వైఎస్సార్ కాపు నేస్తం 3.60 లక్షలమందికి అప్పట్లో మంచి జరిగితే, ఇప్పుడు 1884 మందికి మంచి జరిగిస్తున్నాం.నేతన్న నేస్తం ద్వారా అప్పట్లో 80,686 మందికి మంచి జరిగింది. ఇప్పుడు 352 మందికి మంచి జరిగిస్తున్నాం. వీళ్లే కాకుండా కొత్తగా మరో 1,17,161 మందికి పెన్షన్లు మంజూరు చేసే కార్యక్రమం. మరో 1,11,321 మందికి కొత్త బియ్యం కార్డులు ఈనెల నుంచే వారికి కూడా ఇవ్వడం జరుగుతోంది. 6,314 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు, 34,623 మందికి కొత్తగా ఇళ్ల స్థలాలు ఇస్తున్నాం.పథకం అయిన తర్వాత నెల సమయం ఇచ్చి అప్లికేషన్ పెట్టుకొనే వెసులుబాటు కల్పిస్తూ, వాలంటీర్ సేవలు అందుబాటులో ఉంచడం, సచివాలయంలోకి వారే వెళ్లి దరఖాస్తు చేసుకొనే వెసులుబాటు, 1902కు ఫోన్ చేసినా వాళ్లు గైడెన్స్ ఇస్తున్నారు. ఇవన్నీ కూడా గవర్నమెంట్‌లో ఒక జవాబుదారీ తనం, ఒక ట్రాన్స్ పరెన్సీ, ఏ ఒక్కరూ మిస్ కాకూడదన్న భావన, తపన, తాపత్రయంతో ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పే సంకేతంగా తెలిపారు.సాంకేతిక కారణాలతో పథకాలు అందని తమలాంటి వారికి తిరిగి మరో అవకాశం ఇస్తూ సంక్షేమాన్ని అమలు చేయడంపై లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కారణాలతో సంక్షేమ పథకాలు మిస్ అయిన తమకు మళ్లీ తిరిగి అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, గతంలో ఎవ్వరూ ఇలా సంక్షేమ పథకాలు ఇవ్వలేదని లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇంత బాధ్యతగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం చాలా సంతోషాన్ని ఇస్తుందని, మమ్మల్ని ఈ స్థాయిలో పట్టించుకున్న నాయకుడు మీరేనంటూ లబ్దిదారులు ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. గతంలో దరఖాస్తు చేసుకుంటే సరిగ్గా రాలేని పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఏదైనా కారణాలతో మిస్ అయిన సంక్షేమ పథకాలు మళ్లీ అమలు చేస్తున్నారని, అర్హత ఉంటే చాలు సిఫార్సు లేకుండానే సంక్షేమాన్ని ఇస్తున్నారని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## షర్మిల రాకతో మాకొచ్చే నష్టం ఏమీలేదు: మంత్రి




**తిరుమల,జనవరి 5 (సమ సమాజం):** తిరుమల శ్రీవారిని రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఎవరు ఏ పార్టీలో చేరినా తమకేమీ కాదన్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరినంత మాత్రాన ఆంధ్రప్రదేశ్‌లో ఏమీ కాదన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు వల్లే కానిది ఎవరివల్ల అవుతుందని ప్రశ్నించారు. తమ పార్టీకి నష్టం ఏమి లేదని అన్నారు. టికెట్ల విషయములో ఎవరికి అసంతృప్తి లేదన్నారు. తమ పార్టీలో టికెట్లు ఎవరికి ఇచ్చుకుంటే చంద్రబాబుకు ఏం సంబంధమని మంత్రి మేరుగ నాగార్జున ప్రశ్నించారు.

# సుప్రీంకోర్టులో భారతీ సిమెంట్స్‌కు ఎదురుదెబ్బ

### ఇచ్చిన తీర్పును మరోసారి పరిశీలించాలని

### హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచన

న్యూఢిల్లీ,జనవరి5(ఆర్ఎన్ఎ):సుప్రీంకోర్టులో భారతీ సిమెంట్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జగన్ అక్రమాస్తుల కేసులో భారతీ సిమెంట్స్ ఎఫ్‌డీలపై తెలంగాణ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తప్పు బట్టింది. భారతీ సిమెంట్స్‌కు చెందిన రూ.150 కోట్లు విడుదల చేయాలని గతంలో ఈడీని హైకోర్టు ఆదేశించింది. బ్యాంకు గ్యారంటీలు తీసుకుని ఎఫ్‌డీలు విడుదల చేయాలని సూచించింది. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై గతంలో ఈడీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ అభయ్ ఒఖా నేతృత్వంలోని ధర్మాసనం ఈడీ వాదనలతో ఏకీభవించింది. గతంలో ఇచ్చిన తీర్పును మరోసారి పరిశీలించాలని హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది.కాగా, బ్యాంకు గ్యారంటీలు తీసుకున్నాకే ఎఫ్‌డీలు జప్తు చేశారని భారతీ సిమెంట్స్ న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఎఫ్‌డీలపై వచ్చిన వడ్డీనైనా విడుదల చేయాలని భారతీ సిమెంట్స్ మరో పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. పిటిషన్లపై విచారణ ముగిసినట్లు ప్రకటించింది. అభ్యంతరాలు ఉంటే హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసింది.

# బిఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలు !

**హైదరాబాద్, జనవరి 5 (సమ సమాజం):** ఎన్నికల్లో ఓటమిని బీఆర్ఎస్ అంగీకరించలేకపోతోందని ఆ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలతో అర్థం అవుతోంది. నెలరోజులు తిరక్కుండానే కాంగ్రెస్‌ను 420 అంటూ బుక్‌లెట్ విడుదల చేయడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనంగా చూడాలి. దాదాపు పదేళ్లపాటు అహంకారంతో కూడిన అధికారం చెలాయించి..తెలంగాణను అప్పులకుప్పగా తయారు చేసిన కెసిఆర్, ఆయన కుటుంబం ఇప్పుడు, అప్రజా స్వామికంగా మాట్లాడుతోంది. అధికారం పోవడంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో ప్రేలాపనలు చేస్తోంది. దళిత సిఎం వంటి హామీ మొదలు అనేక హామీలను అమలు చేయకుండా, తెలంగాణ అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణను దోచుకున్నది చాలక ఇప్పుడు ..కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే బురదజల్లే మైండ్‌గేమ్ ఆడుతోంది. ఎక్కడ తమ అవినీతిని తవ్వి తీస్తారోనన్న భయం బిఆర్ఎస్ నేతలను వెన్నాడుతోంది. అందుకే నిద్ర పోవడం లేదు. వెంటనే హామీలు అమలు చేయడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదేమో. పార్లమెంట్ ఎన్నికల్లో తమకు ఓట్లు పడాలంటే ఇలాంటి ఎత్తుగడలు వేయాలని అనుకుంటున్నారేమో...ఇంకా అధికార మత్తు వీడకపోవడం వల్ల..తమకు అధికారం లేదన్న నిజాన్ని గుర్తించకుండా చేస్తున్న విపరీత వ్యాఖ్యలు తప్ప మరోటి కాదు. వారి మాటలు వింటున్న వారికి వెగటు పుట్టించడమే గాకుండా..ప్రజల్లో ఛీత్కరించుకునే పరిస్థితి రాబోతోంది. ప్రజలు పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేశారని, తమను ఓడించి తప్పు చేశామని బాధపడుతున్నారని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖలు ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ముఖ్యంగా కెటిఆర్ తదితరులు ఇలా అనుకుంటున్న తీరును రిదిద్దుకుంటే మంచిది. నిజానికి ప్రజలు సరిగ్గానే ఓటేశారు. కెసిఆర్ అహంకార పూరిత అధికారాన్ని తట్టుకోలేకనే దించేశారు. దీనికి లెక్కలు కట్టాల్సిన పనిలేదు. తమకు , కాంగ్రెస్ పార్టీకి కేవలం రెండు శాతం ఓట్ల తేడానేనని లెక్కలేయడం మానేస్తే మంచిది. గోబెల్స్ ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ముమ్మాటికీ బిఆర్ఎస్ అని చెప్పక తప్పదు. 32 మెడికల్ కాలేజీలకు బదులు 32 యూట్యూబ్ చానళ్లు పెట్టుకోవాల్సిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన ఫ్రస్టేషన్‌ను నిరూపిస్తోంది. అధికారమనే పొర కమ్మడంతో ప్రజలు కనిపించక పాలన చేశారు. ప్రజాభవన్ వద్దకు వెళితే ప్రజలు ఎలాంటి సమస్యలతో వస్తున్నారో కనిపిస్తుంది. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ పేర్లతో ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించి, బలవంతంగా రైతుల భూములు గుంజుకుని, తమ ఫామ్‌హౌజ్ భూములకు మాత్రం కంచెలు వేసుకుని నిరంకుశంగా పోలీసులతో లాఠీ దెబ్బలు తినిపించి, ప్రజలను, రైతులను జైళ్లకు పంపి, ఊచలు లెక్కబెట్టించిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు. ఇవన్నీ కాదనలేని సత్యాలు. నిరంకుశ పాలనను తారాస్థాయికి తీసుకుని వెళ్లిన విషయం మరచిపోయి...ఇప్పుడు నంగనాచి మాటలు మాట్లాడితే ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. మొత్తంగా కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ హైకమాండ్ తీరు తప్పుల్ని దిద్దుకునేలా కనిపించడం లేదు. ఎందుకు ప్రజలు తమను దూరం పెట్టారో కారణాలను విశ్లేషించడం లేదు. లోతుగా విశ్లేషిస్తే గ్రేటర్‌లో తప్ప.. మిగిలిన ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఏకంగా పది శాతానికిపైగా ఓట్ల తేడాతో వెనుకబడిందని ఫలితాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రెండు కంటే తక్కువ శాతం ఓట్ల తేడా ఉందని ఆ మార్పు రావడానికి ఎంతో కాలం పట్టదని బీఆర్ఎస్ నేతలు సర్దిచెప్పుకుంటే సరిపోదు. తప్పులు సరిదిద్దుకుందామన్నా ఇప్పుడు అవకాశం లేదు. కాళేశ్వరం పాపం బద్దలు కాబోతున్నది. సింగరేణి పాపం కూడా బద్దలు కాబోతున్నది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపకం, దళితబంధు..ఇలా అన్ని స్కీమ్‌ల వెనక పెద్దపెద్ద స్కాములు ఉన్నాయని అంటున్నారు. ఇవన్నీ గమనించే కేటీఆర్ పదేపదే ఈ రెండుశాతం తేడా ఓట్ల సిద్దాంతాన్ని చెబుతున్నారు. ప్రజలు తప్పు చేశారన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. గెలిచిన పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారిస్తాయి. వాళ్లకు అవకాశం ఇచ్చిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తాయి. కానీ తెలంగాణలో మాత్రం భిన్నపరిస్థితులు నెలకొన్నాయి. బీఆరెస్ ఇప్పటికీ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నది. ప్రజలకు తాము ఎంతో చేసినా మమ్మల్ని ఆదరించలేదని వాపోతున్నది. వాస్తవాలను విస్మరించడం వల్లనే ప్రజలు తమకు బుద్ధి చెప్పారని అంగీకరించే సంస్కారం బిఆర్ఎస్ నేతలకు లేకుండా పోయింది. వాస్తవాన్ని గత పాలకులు ఇప్పటికీ అంగీకరించడం లేదన్నది అర్థం అయ్యింది. అందుకే నెలరోజులు కూడా కానీ కొత్త ప్రభుత్వాన్ని ఎలా బద్‌నామ్ చేయాలా అని ఆలోచన చేస్తున్నారు. ఓ వైపు బిజెపి, మరోవైపు బిఆర్ఎస్ ఇదే పనిలో ఉన్నాయి. తెలంగాణలో కనీవినీ ఎరుగని అభివృద్ధి చేశామని అయినా ప్రజలు ఓడగొట్టారని .. వాళ్లకు మంచి చేయకుండా యూట్యూబ్ చానళ్లు పెట్టుకున్నా గెలిచేసేవారమని కేటీఆర్ నిట్టూర్పులు విడుస్తున్నారు. కేటీఆర్ తీరు చూస్తుంటే అధికారం లేకపోవడంతో ఉండలేకపోతున్నారని అర్థం అవుతోంది. ప్రజల తీర్పును జీర్ణించుకోలేకపోతున్నారని ప్రజలు కూడా నిట్టూరుస్తున్నారు. చేసిన తప్పులను ఒప్పుకుని, మరోసారి కష్టపడి ప్రజల మనసుల్ని గెలుచుకనే ప్రయత్నం చేస్తేనే బిఆర్ఎస్‌కు మనుగడ ఉంటుంది. ఇలాగే పిచ్చిపిచ్చిగా వాగితే మాత్రం ప్రజలు కర్రుకాల్చి వాతలు పెట్టడం ఖాయం. ప్రజల నాడిని పసిగట్టి ఆత్మపరిశీలన చేసుకుని పాలనను ప్రజలకు చేరువ చేయడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలం అయ్యింది. ప్రజలంటే లెక్కలేకుండా వ్యవహరించింది చాలక... సిఎం అన్నవాడు ప్రజలను కలవాల్సిన అవసరం ఏముందని వాదించిన మూర్ఖులు...ప్రజల ఓట్లు ఎందుకు కావాలో చెప్పలేదు. ప్రజలు కూడా తమకు అవసరం లేని, తమను కలవని సిఎం వద్దను కున్నారేమో.. అందుకే ఓడించారేమో.. వీరు ఇలాగే మాట్లాడితే..ఇలాగే లెక్కలు వేస్తే..వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరింత భంగపాటు తప్పదని గుర్తించాలి. అందుకే మంత్రి సీతక్క ఓ మాట అన్నారు...తమది గడీల పాలన కాదని..గరీబు బిడ్డల పాలన అని..!

# ప్రభుత్వ భూములను కాజేస్తున్న భూ బకాసురులు

## సర్వే నంబర్ 220,490 భూమి స్వాహా

### ప్రభుత్వ భూములను కాపాడలేని స్థితిలో రెవిన్యూ అధికారులు



**సంగారెడ్డి, జనవరి 5 (సమసమాజం)** ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే భూ బాకాసురులకు దోచిపెడుతున్నారు. వివరాలలోకి వెళితే.. సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో సర్వే నంబర్ 220, 490లో గల ప్రభుత్వ భూమిని ప్రైవేటు కంపెనీలకు విక్రయించి భూ కబ్జాదారులు సొమ్ము చేసుకుంటున్నారు. గత పది సంవత్సరాల క్రితం ఈ భూముల కోసం పోరాడిన వ్యక్తులు మరణించడంతో అడిగేవారు లేరని భూ బకాసురులు రెచ్చిపోతున్నారు గతంలో వీఆర్ఏగా ఉన్న కుటుంబ వ్యక్తి ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. సర్వే నంబర్ 490 లో గల భూమి దాదాపు 5 ఎకరాలు ఉండగా ఇప్పటికే న్యూలాండ్ పరిశ్రమ వారికి, మరికొంత ఇతరులకు విక్రయించినట్లు అలాగే 220 సర్వే నెంబర్లు గల భూమి విక్రయించినట్లు సమాచారం. ఇప్పటికే సామాజిక కార్యకర్తలు, ఇతరా పార్టీల నాయకులు అధికారుల దృష్టికి తీసుకుపోయినా అధికారులు పట్టించుకోకపోవడం గమన్హాం. ఇప్పటికైనా అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై రెవిన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# వైసిపికి మరో బిగ్ షాక్

### కాపు రామచంద్రారెడ్డికి టిక్కెట్ నిరాకరణ ♦ నమ్మించి గొంతు కోశారన్న కాపు ♦ భార్యాభర్తలం ఇద్దరం పోటీ చేస్తామని ప్రకటన



**అమరావతి,జనవరి 5 (సమ సమాజం):** వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ చీఫ్, సీఎం జగన్ కు పంపించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రామచంద్రారెడ్డి.. సీఎం జగన్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. జగన్‌ను నమ్ముకుని కాంగ్రెస్ నుంచి వచ్చానన్న రామచంద్రారెడ్డి... తనకు మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. జగన్ చెప్పిన ప్రతి పని చేశామని ఇప్పుడు... సర్వేపేరు చెప్పి టికెట్ ఇవ్వలేమనడం బాధగా ఉందని కాపు రామచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీలో తమకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కనీసం జగన్ తనకు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కల్యాణదుర్గం నుంచి తాను, రాయదుర్గం నుంచి తన భార్య స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. కాపు రామచంద్రారెడ్డి 2009లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాయదుర్గం నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్ సీపీలో చేరారు. 2012లో జరిగిన ఉపఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. రాష్ట్ర విభజన తరువాత ఏపీలో 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అతి స్వల్ప మెజారిటీతో ఓటమి పాలయ్యారు. ఇక 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీచేసి 14 వేల 49 ఓట్ల మెజారిటీతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఈ క్రమంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై వైసీపీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సర్వే పేరు చెప్పి తన గొంతు కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయదుర్గం, కళ్యాణ దుర్గం నుంచి రెండు చోట్ల తాను, తన భార్య పోటీ చేస్తామని స్పష్టం చేశారు.'రాయదుర్గం నుంచి నా భార్య తప్పని సరిగా పోటీ చేస్తారు. సీఎంను కలిసి మాట్లాడడం మాకు కుదరలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కలిసే అవకాశం రాలేదు. ఇంత కన్నా అవమానం మాకు ఎప్పుడు జరగలేదు. నమ్మించి తెచ్చి మా గొంతు కోశారు. ఇకనైనా సొంత నిర్ణయంతో స్వతంత్రంగా లేదా అవకాశం కల్పించిన ఏ పార్టీ అయినా పోటీకి సిద్ధం. నేటికీ ఒక్కసారి కూడా వేరే పార్టీతో మాట్లాడలేదు. మా ఇంటి నిండా లైట్ లు వేస్తే జగన్ ఫోటో లే కనబడతాయి. వైసీపీ పెట్టినప్పుడు ఐదేళ్లు పదవీకాలం వదులుకొని వచ్చాను. 2014, 19లో పోటీ చేయను అన్నా మంత్రి పదవి ఇస్తాను అని పోటీ చేయించారు. రాత్రి, పగలు గడప గడపకు తిరిగాను అయిన సర్వే పేరుతో టికెట్ నిరాకరించారు. మా జీవితాలు సర్వనాశనం అయ్యాయి. ఈ రోజు వరకు జగన్ మా దేవుడు అనుకున్నాం. జగన్ మా గొంతు కొస్తాడనుకోలేదు. స్వతంత్రంగా గెలిచే సత్తా కూడా మాకు ఉంది' అని కాపు రామచంద్రారెడ్డి అన్నారు.

# ఎమ్మెల్యే దానం భూకబ్జాలపై ఫైర్

### కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ కోరిన నారాయణ



**హైదరాబాద్,జనవరి 5 (సమ సమాజం):** బేగంపేటలోని ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో పేదల ఇళ్లు అన్యాయంగా కూల్చి కబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరులపై కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో భూకబ్జాదారులు పేదల ఇళ్లు కూల్చిన ప్రాంతాన్ని రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఈ.టి నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, సనత్‌నగర్ నియోజకవర్గం కార్యదర్శి ఎండి సలీం ఖాన్‌లతో కలిసి సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. కూల్చివేసిన ఇళ్లు తిరిగి నిర్మించుకోవడానికి ప్రభుత్వం సహాయం అందించాలన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని బస్తీ వాసులకు హామి ఇచ్చారు. దానం నాగేందర్ అనుచరులు తిరిగి పేదల జోలికొస్తే తాట తీస్తామని ఈ సందర్భంగా నారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇంతియాజ్ ఖాన్, సైఫ్‌ఖాన్, జావీద్, వెంకటేష్, దశరథ్ తో పాటు స్థానికులు పాల్గొన్నారు. బేగంపేట ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ పేదల ఇళ్లను నాయకులు బెదిరించి ఖాళీ చేయిస్తున్నారని జనవరి 2న బస్తీ వాసులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ విషయం మీడియాలో రావడంతో అసలు విషయం తెలుసుకునేందుకు ఈనెల 3వ తేదిన మానవ హక్కుల వేదిక హైదరాబాద్ యూనిట్ బృందం ప్రకాశ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లోని ఇళ్లు కూల్చిన ప్రాంతాన్ని మానవ హక్కుల వేదిక హైదరాబాద్ యూనిట్ ఉపాధ్యక్షులు బిలాల్, ప్రధాన కార్యదర్శి సంజీవ్‌తో కూడిన బృందం నిజ నిర్ధారణ జరిపింది. జిల్లా కలెక్టర్ విచారణ జరిపి ఆ బస్తీ వాసులకు చట్టరిత్యా నివాస హక్కులు కల్పించాలని కమిటీ డిమాండ్ చేసింది. బస్తీ వాసులకు రౌడీల నుంచి పోలీస్ కమిషనర్ పూర్తి రక్షణ కల్పించాలని, ఎమ్మెల్యే దానం నాగేందర్ పాత్రపై ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని నిజనిర్ధారణ కమిటీ డిమాండ్ చేసింది.

# భారత క్రికెట్ ను విశ్వవిజేతగా నిలిపిన యోధుడు

(మొదటి పేజీ తరువాయి) వహించిన ఏకైక ప్రపంచకప్ పోటీలో భారత్‌ను విశ్వవిజేతగా తీర్చిదిద్దాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి నిష్క్రమించే నాటికి అత్యధిక టెస్ట్ వికెట్లు సాధించిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. 1999 అక్టోబర్ నుంచి 2000 ఆగష్టు వరకు 10 మాసాల పాటు భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. సాధించిన రికార్డులు 1994, జనవరి 30న శ్రీలంకపై బెంగుళూరులో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో న్యూజీలాండ్కు చెందిన రిచర్డ్ హాడ్లీ రికార్డును అధికమించి టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా అవతరించాడు. తరువాత ఇతని రికార్డు కూడా ఛేదించబడింది. టెస్ట్ క్రికెట్‌లో 4000 పరుగులు మరియు 400 వికెట్లు డబుల్ ఫీట్ సాధించిన తొలి ఆల్‌రౌండర్‌గా రికార్డు సృష్టించాడు.1988లో జోయెల్ గార్నర్ రికార్డును అధికమించి వన్డేలలో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా అవతరించాడు. తరువాత 1994లో పాకిస్తాన్కు చెందిన వసీం అక్రం ఈ రికార్డును ఛేదించాడు.వన్డేలలో సెంచరీ సాధించిన మొట్టమొదటి భారతీయుడు.లార్డ్స్ మైదానంలో వరుసగా 4 సిక్సర్లు కొట్టి ఈ ఘనత పొందిన తొలి బ్యాట్స్‌మెన్‌గా అవతరించాడు. అవార్డులు1979-80 లో అర్జున అవార్డు1982 , 983లో పద్మశ్రీ అవార్డు1, 1991లో వి÷-డజెన్ క్రికెటర్ ఆఫ్ దొ ఇయర్ అవార్డు, 2002లోపద్మవిభూషణ్ అవార్డు ,వి÷-డజెన్ ఇండియన్ క్రికెటర్ ఆఫ్ ది సెంచరీ 2013లో టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ ఈ సంవత్సరానికిగానూ కల్నల్ సికె నాయుడు జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపికయ్యాడు. ఈ పురస్కారంలో భాగంగా ఆయనకు ట్రోఫీ, 25 లక్షల చెక్ అంజేస్తారు. ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ ఆల్‌రౌండర్లలో ఒకడైన కపిన్ భారత్ తరపున 131 టెస్టులు ఆడి 434 వికెట్లు పడగొట్టాడు. ఇదే ఫార్మాట్లో 400 వికెట్లు, 500 పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. 225 వన్డేలు ఆడిన కపిల్ 253 వికెట్లు తీసి 3783 పరుగుల సాధించాడు. ఇతని సారథ్యంలోనే భారతజట్టు 1983లో ప్రపంచ కప్ సాధించింది.

# కాళేశ్వరంపై విచారణ అనగానే వణుకు

- అక్రమాల్లో ఎవరి వాటా ఎంతో తేలుతుంది
- మంచిని జీర్ణించుకోలేకే కెటిఆర్ చిల్లర మాటలు
- తొమ్మిడిన్నరేళ్లు తెలంగాణను అడ్డంగా దోచుకున్నారు
- బిఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఘాటు విమర్శలు



**వరంగల్,జనవరి 5 (సమ సమాజం):** తెలంగాణలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటూ నిర్మించిన ప్రాజెక్టు కాళేశ్వరంలో లోపాలపై న్యాయ విచారణ అనగానే మాజీ సీఎం కేసీఆర్ ఆయన తనయుడు, కేటీఆర్‌లో వణుకు మొదలైందని అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లలో అమలు చేయలేని కనీస అవసరాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక కేటీఆర్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మంత్రి కొండా సురేఖ అన్నారు. కాళేశ్వరంపై న్యాయ విచారణ అనగానే.. బీఆర్ఎస్ అగ్రనేతల్లో,మాజీ మంత్రుల్లో వణుకు మొదలైందన్నారు. అందులో 4వ పేజీలో...

# ప్రజావాణిలో సమస్యల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి) తరలివచ్చారు. ఇదే క్రమంలో మెదక్ జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. ప్రజా పాలన సమావేశం రసాభసగా మారింది. నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ముందు రైతలు ఆందోళనకు దిగారు. తమ భూములు కబ్జాకు గురైనా అధికారులు పట్టించు కోవడం లేదన్ని ÷ర్ అయ్యారు. వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యాక్రమంలో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడు తుండగా రైతులు ఆందోళన చేశారు. తమ భూములు కబ్జాకు గురయ్యాయని రైతులు ఎమ్మెల్యేను నిలదీశారు. కబ్జాదారులకు తాసిల్దార్ మద్దతిస్తున్నాడంటూ ఆరోపించారు. 10 సంవత్సరాల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# గవర్నర్ ఫైల్ తొక్కిపెట్టడం కుదరదు

### హైకోర్టులో ఎమ్మెల్సీ అభ్యర్థుల పిటిషన్

**హైదరాబాద్,జనవరి 5 (సమ సమాజం):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవులకు నామినేట్ చేస్తూ.. గవర్నర్‌కు రెకమెండ్ చేయగా దానిని గవర్నర్ తమిళసై పక్కన పెట్టారు. ఇందులో దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ.. ఆ అభ్యర్ధనను గవర్నర్‌కు పంపారని, కానీ గవర్నర్ దానిని నిలుపు చేశారని, కేబినేట్ నిర్ణయాన్ని ఆపడానికి వీలులేదని వీరు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్ పై హైకోర్టు విచారణ జరిపింది. క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపడానికి వీలు లేదని శ్రవణ్, సత్యనారాయణ తరుపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఆర్టికల్ 361 ప్రకారం ఈ పిటిషన్‌కు అర్హత లేదని గవర్నర్ తరుపు కౌన్సిల్ వాదించింది. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు పిటీషన్ మెంటేనబిలిటీ పై విచారణ జరుపుతామని తెలిపింది. తదుపరి విచారణ జనవరి 24 కు వాయిదా వేసింది. కాగా, గత బీఆర్ఎస్ సర్కార్ నామినేటెడ్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయన పేర్లను సూచించింది. ఇందుకు అప్పటి క్యాబినెట్ కూడా ఆమోద ముద్రవేసింది.చివరగా గవర్నర్ దగ్గరకు ఫైల్ వెళ్లగా గవర్నర్ హోల్డ్ లో పెట్టింది. గత నెలలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో శ్రవణ్, సత్యనారాయణ ఎమ్మెల్సీ పదవుల విషయం అయోమయంలో పడింది. దీంతో వారు కోర్టును ఆశ్రయించారు. అయితే గవర్నర్ ఆమోదిస్తేనే వారికి చట్టబద్ధత వస్తుంది.

# మల్లన్న కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**చేర్యాల,జనవరి 5 (సమ సమాజం):** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయవర్గాలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పర్యటించి కల్యాణ వేదిక, గ్యాలరీలు, పోలీస్ బందోబస్తు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం క్యూలైన్లు పరిశీలించి ఆలయ ఈవో బాలాజీకి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా కొమురవెల్లి మల్లన్న కల్యాణ మహోత్సం నిర్వహించేందుకు తాము పూర్తి స్థాయిలో సహకరిస్తామన్నారు. అన్నివర్గాల భక్తులు స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొని అనంతరం మల్లన్న స్వామిని దర్శించుకునే విధంగా ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కల్యాణోత్సవానికి వచ్చిన ప్రతి భక్తుడికి తాగు నీటి వసతి కల్పించాలని, బస్ సర్వీస్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సిలువేరు సిద్దప్ప, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గీస భిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, ఉపసర్పంచ్ కొండా శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు సార్ల కిష్టయ్య, మెరుగు శ్రీనివాస్‌గౌడ్, తలారి కిషన్, పడిగన్నగారి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను బద్నామ్ చేసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి) శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపెంచారన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఎన్ని హామీలు నెరవేర్చారో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవరు స్తుందని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు భయం పట్టుకుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన దళితులకు మూడు ఎకరాల భూమి ఇంటికో ఉద్యోగ హామీలు నెరవేర్చలేక పోయారని విమర్శించారు. సోనియా గాంధీ ఖమ్మంలో పోటీ చేస్తే ఆ ప్రభావం అన్ని నియోజకవర్గాల్లో ఉంటుందన్నారు. రాష్ట్రంలో సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అన్ని నియోజకవర్గాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తానని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో సోనియా గాంధీని అత్యధిక మెజారితో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి ప్రధానిని చేసి ఇండియా కూటమిని గెలిపిస్తామని వీహెచ్ స్పష్టం చేశారు.

# నగ్న ఫోటోల పేరుతో బెదిరింపు

### బిటెక్ విద్యార్థిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,జనవరి 5 (సమ సమాజం):** అమ్మాయిల న్యూడ్ ఫోటోలు సోషల్ మీడియాలో పెడతానని బ్లాక్ మెయిల్ చేస్తున్న ఓ యువకుడిని సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేడ్చల్ కు చెందిన బీటెక్ విద్యార్థి జిష్ణు కీర్తన్ రెడ్డి ఇన్‌స్టాలో అమ్మాయిల పేరుతో ఫేక్ అకౌంట్లతో ప్రొఫైల్ క్రియేట్ చేసి అమ్మాయిలతో చాటింగ్ చేస్తుండేవాడు. అమ్మాయిలతో పరిచయాలు పెంచుకుని తన న్యూడ్ ఫోటోలు అమ్మాయిలకు పెట్టి..వారి ఫోటోలు పంపించమని చెప్పేవాడు. ఇలా అమ్మాయిల ఫోటోలు సేకరించేవాడు. ప్రతి రోజు న్యూడ్ ఫోటోలు పంపాలని బెదిరించేవాడు. లేకపోతే వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరించేవాడు. ఇలా ఓ స్కూల్ విద్యార్థిని సైతం న్యూడ్ ఫోటోలు పంపాలని బ్లాక్ మెయిల్ చేశాడు. వేధింపులు తట్టుకోలేక ఆ బాలిక తన తల్లిదండ్రులకు విషయం చెప్పింది. దీంతో బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి జిష్ణు కీర్తన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఇలా చాలా మంది అమ్మాయిలను వేధించాడని పోలీసులు తెలిపారు.

# ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు

### 27వ వారంలోనూ అబార్షన్‌కు అనుమతి

**న్యూఢిల్లీ,జనవరి 5 (సమ సమాజం):** ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వివాహానంతరం వచ్చే గర్భాన్ని మహిళ 27వ వారంలోనూ అబార్షన్ చేయించుకునేందుకు అనుమతిచ్చింది. ఇటీవల తనకు గర్భం వద్దని కోర్టును సంప్రదించిన మహిళ వేసిన పిటిషన్ పై విచారణ చేపట్టిన ఢిల్లీ కోర్టు.. భర్త మరణించిన తర్వాత తనకు తీవ్ర మానసిక సమస్యలు మొదలయ్యాయని తెలిపింది. ఈ విషయాలను పరిగణలోకి తీసుకున్న కోర్టు.. తాజాగా ఆమె 27వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతిస్తున్నట్టు జస్టిస్ సుబ్రహ్మణ్యం ప్రసాద్ తీర్పు వెల్లడించారు. 27వారాలు దాటినప్పటికీ ఆ మహిళకు అబార్షన్ చేయాలని కోర్టు ఎయిమ్స్ ఆస్పత్రిని కోరింది. పిటిషన్ దాఖలు చేసిన మహిళ ఒక వితంతువని ఢిల్లీ ఎయిమ్స్ ఇచ్చిన నివేదిక ప్రకారం.. భర్తను కోల్పోయిన ఆమె తీవ్రమైన మానసిక సమస్యతో బాధపడుతోంది. ఆమె మానసిక పరిస్థితి సరిగా లేనందున ఆమె గర్భంతో ఉంటే తనకు తాను హాని చేసుకునే అవకాశముందని పలు నివేదికలు సూచించినందున కోర్టు.. ఈ కీలక నిర్ణయాన్ని వెలువరించింది. ఇలాంటి ఘటనే గతంలో ముంబయిలో జరిగింది. గుండె సంబంధిత సమస్యతో బాధపడిన ఓ మహిళ 27 వారాల గర్భవిచ్ఛిత్తికి బాంబే హైకోర్టు గతంలో అనుమతించింది. కోర్టు ఆదేశాలతో ముంబయిలోని పరేల్ కేఈఎం ఆస్పత్రి వైద్యులు ఆగస్టు 8న అత్యవసర అబార్షన్ నిర్వహించగా.. శిశువు సజీవంగా జన్మించింది.

# ఎపిని 30 ఏళ్లు వెనక్కి నెట్టిన జగన్



సైకో పాలన పోయి..సైకిల్ రావాలి

చీమకుర్తి గ్రానైట్‌ను దోచేశారు

పది ఇచ్చి..వంద దోచేస్తున్నారు

కనిగిరి వాసులు వలసలుపోతున్నా పట్టింపులేదు

కనిగిరి నుంచి శంఖారావం పూరించిన చంద్రబాబు

**ఒంగోలు,జనవరి 5 (సమ సమాజం):** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏపీని మరో 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘాటు విమర్శలు చేశారు. తన దివాళాకోరు విధానాలతో ఎపిని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. శుక్రవారం నాడు కనిగిరిలో సమర శంఖారావం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సభకు టీడీపీ, జనసేన శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని కనిగిరి నుంచి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'నేను సైకోకి భయపడను. సైకో పోవాలి.... సైకిల్ రావాలి. పులివెందుల నుంచి వచ్చి చీమకుర్తి గ్రానైట్ దోచుకుంటున్నారు. కనిగిరి ప్రాంత ప్రజలు పేదరికంలో ఉన్నా....ఇతర ప్రాంతాల వలస వెళ్లి స్థిరపడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వా కనిగిరి రూపురేఖలు మారుస్తాను. అభివృద్ధి, సంక్షేమం టీడీపీ నినాదం. దేశంలో మొదటిసారి రెండు రూపాయలకే ఎన్టీఆర్ బియ్యం ఇచ్చారు. ప్రజలకి జగన్ ఇప్పుడు 10రూపాయలు ఇచ్చి.. 100 దోచుకుంటున్నారు. జగన్ ప్రభుత్వానికి సంపద సృష్టించడం తెలియదు... ఉద్యోగాలు ఇవ్వడం తెలియదు. జాతీయ స్థాయిలో జరిగిన సర్వేలో నిరుద్యోగంలో ఏపీ మొదటి స్థానంలో ఉంది' అని చంద్రబాబు తెలిపారు. ఒక్క ఛాన్స్ ఇచ్చారు.... ఇప్పుడు మోసపోయామని చెబుతున్నారు. ఎన్నికల సమయంలో జగన్ ముద్దులు పెట్టి ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారు. రాష్ట్రాన్ని సైకో చేతిలో పెడితే ఐదేళ్లలో ఐదు కోట్ల మంది బాధితులు అయ్యారు. టీడీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇస్తే....జగన్ గంజాయి ఇస్తున్నాడు. దేశంలో పెట్రోల్, డీజిల్, ఏపీలో విద్యుత్ ఛార్జీలు ఎక్కువ. జగన్ దోపిడీ వల్ల విద్యుత్ బిల్లులు పెరిగాయి. చెత్త నుంచి సంపద సృష్టించాలని మేం ప్రయత్నించాం. చెత్త మీద పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కుంభకోణాలు జరుగుతున్నాయి. టీడీపీ ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా ఇస్తే జగన్ ట్రాక్టర్ ఇసుకకి 5000 వేల రూపాయలు వసూలు చేస్తున్నాడు. జగన్ నాసిరకం మద్యం అమ్మి పేదల రక్తం తాగుతున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం తక్కువ ధరకే ఇస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కనిగిరి రూపురేఖలు మారుస్తా. అభివృద్ధి, సంక్షేమం టీడీపీ నినాదం. దేశంలో మొదటి సారి రెండు రూపాయలకే ఎన్టీఆర్ బియ్యం ఇచ్చారు. ప్రజలకి 10 రూపాయలు ఇచ్చి 100 దోచుకుంటున్నారు. జగన్ ప్రభుత్వానికి సంపద సృష్టించడం తెలియదు. ఉద్యోగాలు ఇవ్వడం తెలియదు. జాతీయ స్థాయిలో జరిగిన సర్వేలో నిరుద్యోగంలో ఏపీ మొదటి స్థానంలో ఉంది. 2019లో ఒక్క ఛాన్స్ ఇచ్చారు. ఇప్పుడు మోసపోయామని చెబుతున్నారు. ఎన్నికల సమయంలో ముద్దులు పెట్టి ఇప్పుడు పిడి గుద్దులు గుద్దుతున్నారు. ' అని చంద్రబాబు విమర్శించారు. 'రాష్ట్రాన్ని సైకో చేతిలో పెడితే ఐదేళ్ళలో ఐదు కోట్ల మంది బాధితులు అయ్యారు. టీడీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇస్తే....జగన్ గంజాయి ఇస్తున్నాడు. జగన్ ప్రభుత్వంలో వీరబాదుడు. దేశంలో పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు ఏపీలో ఎక్కువ. జగన్ దోపిడీ వలన విద్యుత్ బిల్లులు పెరిగాయి. చెత్త నుంచి సంపద సృష్టించాలని మేం ప్రయత్నించాం. చెత్త మీద పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్. రాష్ట్రాన్ని 30 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్ళాడు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కుంభకోణాలు జరుగుతున్నాయి. టీడీపీ ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా ఇస్తే జగన్ ట్రాక్టర్ ఇసుకకి రూ. 5000 వేలు వసూలు చేస్తున్నాడు. జగన్ నాసిరకం మద్యం అమ్మి పేదల రక్తం తాగుతున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నాణ్యమైన మద్యం నాణ్యమైన ధరకి ఇస్తాం.' అని చంద్రబాబు అన్నారు.

# బెంజ్ కార్లలో తిరిగే వారికి ప్రజల కష్టాలు తెలుస్తాయా

## మాజీమంత్రులు హరీష్, కెటిఆర్‌లపై జగ్గారెడ్డి ఫైర్



**హైదరాబాద్,జనవరి 5 (సమ సమాజం):** తెలంగాణ వ్యాప్తంగా మహాలక్ష్మి స్కీమ్ ఉచిత బస్సు ప్రయాణానికి అనూహ్య స్పందన లభిస్తోందని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే.. టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మహిళలంతా ఈ పథకంపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. హరీష్ రావు, కేటీఆర్లకు బస్సు ప్రయాణం తెలియదు. బెంజ్ కార్ల లో తిరిగే వాళ్లకు.. పేదల సమస్యలు ఏం తెలుసు?. బీఆర్ఎస్ నేతలకు తెలిసింది అమరవీరుల స్థూపం మాత్రమే. రుణమాఫీ పై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్, హరీష్ లకు లేదు. అసెంబ్లీలో కేటీఆర్, హరీష్‌రావు రెచ్చిపోతున్నారు నేను గెలిచి ఉంటే.. అసెంబ్లీలో వీళ్లద్దరినీ ఓ ఆట ఆడుకునేవాడినంటూ వ్యాఖ్యానించారు. సంగారెడ్డిలో తాను ఓడిపోతానని ముందే ఊహించానని వ్యాఖ్యానించారు. తాజాగా ఇవాళ గాంధీభవన్‌లో మళ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులపై మండిపడ్డారు. బీఆర్ఎస్‌ది కేసీఆర్ పాలన. కాంగ్రెస్‌ది ప్రజా పాలన. ప్రజాపాలన అనే సంస్కారం బీఆర్ఎస్‌కు లేదు. కేసీఆర్ కుటుంబానికి ఆరోగ్య శ్రీ అవసరం లేకపోవచ్చు.. కానీ పేదలకు ఆ అవసరం ఉంది. సెక్రటేరియట్ లో 9 ఏళ్ల ఫైల్స్ అన్నీ పెండింగ్ లో ఉన్నాయి. మా మంత్రులు వాటి బూజు దులుపుతున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి పోయారు. తెలంగాణ ప్రజలు అప్పు చేయమని అడిగారా?. కేబుల్ బ్రిడ్జి కట్టి మీరే ఇంత చెప్పుకుంటే ఓఆర్ఆర్ సృష్టి కర్త వైఎస్ఆర్ గురించి మేం ఇంకెంత చెప్పాల్సి ఉంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత సోనియా గాంధీ ఇంటికి పోయింది కేసీఆర్ కుటుంబం కాదా?. బీఆర్ఎస్ మాట ఇచ్చి తప్పినందుకు కోర్టులో కేసు వేస్తాం. కేసీఆర్ కుటుంబం 420 కాబట్టే ఓడించి ఇంట్లో కూర్చో బెట్టారు. కేటీఆర్, హరీష్ రావుల కోసం 840 చట్టం తేవాలేమో అని జగ్గారెడ్డి మండిపడ్డారు.

# 92కు చేరిన జపాన్ మృతుల సంఖ్య

## 242 మంది ఆచూకీ గల్లంతు

**టోక్యో,జనవరి 5 (సమ సమాజం):** జపాన్‌లో భూకంప మృతుల సంఖ్య 92కి చేరింది. గల్లంతైన వారి సంఖ్య 242కి చేరిందని అధికారులు శుక్రవారం తెలిపారు. జనవరి 1 నూతన సంవత్సరం రోజున 7.5 తీవ్రతతో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. అనంతరం వందలాదిగా వచ్చిన ప్రకంపనలకు సుమారు 330 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, గురువారం మధ్యాహ్నం వాజిమాలోని వారి నివాసాల శిథిలాల నుండి ఇద్దరు మహిళలను బయటకు తీసినట్లు తెలిపారు. భూకంపం ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో నోటో ద్వీపకల్పంలోని ఓడరేవు నగరమైన వాజిమా కూడా ఒకటి. ప్రకంపనల తీవ్రతకు అగ్ని ప్రమాదం సంభవించడంతో వందలాది ఇళ్లు దగ్ధమయ్యాయి. ఇప్పటికీ ఆ ప్రాంతమంతా మసి, పొగ వ్యాపించి ఉన్నాయి. సుజు ప్రాంతం కూడా పూర్తిగా ధ్వంసమైంది. ఫిషింగ్ బోట్లు మునిగిపోయాయి. సునామీ ధాటికి బోట్లు ఎగిరిపడ్డాయి. ఇషికావా ప్రాంతానికి విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయాయి. సుమారు 30,000 గృహాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోగా, రెండు సమీప గ్రామాలు సహా 89,800 గృహాలకు నీటి పంపిణీ నిలిచిపోయింది. వందలాది మంది ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్నారు. అయితే ఇప్పటి వరకు 242 మంది ఆచూకీ లేకుండాపోయినట్లు తెలుస్తోంది. రెస్క్యూ బృందాలు సుమారు 72 గంటల పాటు తీవ్రంగా అన్వేషించారు. రెస్క్యూ ఆపరేషన్ గురువారం ముగిసిపోవడంతో.. 242 మంది ఆచూకీ కోసం వెతుకులాట ప్రారంభమైంది. సెల్ఫ్ డిఫెన్స్ దళాలు మిస్సైన వారి గురించి తీవ్రంగా వెతుకుతున్నట్లు తెలుస్తోంది. కూలిన ఇండ్ల కింద అనేక మంది చిక్కుకుని ఉంటారని భావిస్తున్నారు. సుజు, వాజిమా పట్టణాల్లో ఎక్కువగా ఇండ్లు కూలాయి. అక్కడ మిస్సైన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉన్నది. ఇప్పటికీ ఇంకా వేలాది ఇండ్లకు విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయింది. కొండచరియలు విరిగిపడడం, రోడ్లు బ్లాక్ కావడం వల్ల అనేక మంది దూరంగా ఉండిపోవాల్సి వస్తోంది. ప్రతి ఒక్కర్నీ గుర్తించే వరకు రెస్క్యూ ఆపరేషన్ ఆగదు అని జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా తెలిపారు. భూకంప బాధితుల కోసం ఈసారి బడ్జెట్‌లో 34 మిలియన్ల డాలర్లు కేటాయించినట్లు జపాన్ సర్కారు తెలిపింది.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు

## ఇరు పార్టీల్లో భారీగా ఆశావహుల

**హైదరాబాద్,జనవరి 5 (సమ సమాజం):** రాష్ట్రంలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేలే లెక్క ప్రకారం కాంగ్రెస్, బిఆర్ఎస్ చెరొకటి గెల్చుకునే అవకాశం ఉంది. దీంతో ఇరు పార్టీల్లో ఆశావహులు తమవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. సభ్యుల సంఖ్య రీత్యా కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ఒక్కో స్థానం దక్కుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి దాదాపు పన్నెండు మంది లైన్లో ఉన్నారు. సీనియర్ల కోటాలో కొందరు, బీసీ కోటాలో ఇంకొందరు, మైనార్టీ కోటాలో మరి కొందరు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వారు కూడా తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ముషీరాబాద్, నిజామాబాద్ అర్బన్, అంబర్ పేట,నాంపల్లి సెగ్మెంట్ల నుంచి ఓడిపోయిన అంజన్ కుమార్ యాదవ్, షబ్బీర్ అలీ, రోహిన్ రెడ్డి, ఫిరోజ్ ఖాన్ తమ వంతు ప్రయత్నాలను ప్రారంభించారు. అయితే బీసీ కోటాలో తనకు అవకాశం వస్తుందని అంజన్ కుమార్ యాదవ్ భావిస్తున్నారు. మైనార్టీ కోటాలో తనకు దక్కుతుందని షబ్బీర్ అలీ అనుకుంటున్నారు. సీఎంకు సన్నిహితుడిగా పేరున్న రోహిన్ రెడ్డి రేసులో ఉన్నారు. ఆయనకు దక్కవచ్చనే ప్రచారం జరుగుతోంది. సీనియర్ల కోటాలో జానారెడ్డి, మధుయాష్కీ, చిన్నారెడ్డి, సంపత్ కుమార్, జగ్గారెడ్డి అవకాశం కోసం వేచి చూస్తున్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఏఐసీసీ నేత సంపత్ కుమార్ రేసులో ఉన్నట్టు సమాచారం. వీరితో పాటు పారిజాత నర్సింహారెడ్డి, ఇనుగాల వెంకట్రామిరెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో అధిష్టానం ఎవరి పేరు ఖరారు చేస్తుందో త్వరలోనే తేలనుంది. ఎన్నికలు జరగనున్న రెండు స్థానాల్లో ఒకటి బీఆర్ఎస్ కు దక్కుతుంది. ఈ సీటు కోసం ఏడుగురు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, నిరంజన్ రెడ్డి, పువ్వాడ అజయ్ లలో ఎవరికో ఒకరికి టికెట్ దక్కవచ్చని తెలుస్తోంది. వీరితోపాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీట్లు త్యాగం చేసిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగామ), తాటికొండ రాజయ్య( స్టేషన్ ఘన్ పూర్) ప్రయత్నాల్లో ఉన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీగా చేస్తామని హామీ ఇచ్చారని, తమకే దక్కుతుందనే భావనతో వారున్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కోసం ప్రయత్నించి రిజెక్ట్ అయిన దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సైతం ఆశిస్తున్నారు. అధినేత ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారన్నది హాట్ టాపిక్ గా మారింది.

# సీట్ల షేరింగ్‌లో విభేదాలు లేవు

## ఉమ్మడి ఆలోచనతో ముందుకు వెళుతున్నాం

### శివసేన ఎంపి సంజయ్ రౌత్ వెల్లడి

**ముంబై,జనవరి 5 (సమ సమాజం):** ఇండియా కూటమిలో సీట్ల కేటాయింపులో విభేదాలు ఏమీ లేవని శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం తెలిపింది. మహారాష్ట్రలో అయితే సవ్యంగానే సాగుతుందని చెబుతుంది. మిగతా చోట్ల కూడా త్వరలో స్పష్టత రానుందని వివరించింది. కూటమిలో సీట్ల కేటాయింపుపై కొద్దిరోజుల క్రితం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హై లెవల్ కమిటీని నియమించారు. కమిటీలోని సీనియర్ నేతలతో మాట్లాడానని, కొద్దిరోజుల్లో కమిటీతో సమావేశం అవుతాం. దీంతో ప్రాథమిక చర్చలు ముగుస్తాయిని శివసేన నేత సంజయ్ రౌత్ అన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ , ఎన్సీపీ, శివసేన, వీబీఏ పార్టీలతో చర్చలు కొలిక్కి వచ్చాయి. ఇక్కడ చర్చలు సానుకూలంగా జరిగాయని.. నాలుగు పార్టీల్లో ఎక్కడ విభేదాలు రాలేవు. మొదట మాత్రం సీట్ల పంపకంపై స్పష్టత లేదని అంగీకరించారు. అందుకే లుకలుకల విషయం బయటకు పొక్కి ఉంటుందని సంజయ్ రౌత్ అన్నారు. మహారాష్ట్రలో శివసేన యూబీటీ 23 చోట్ల, ఎన్సీపీ 11 సీట్లు, కాంగ్రెస్ పార్టీ 22 స్థానాల్లో బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం నాడు ఢిల్లీలో అలయన్స్ కమిటీ, మేనిఫెస్టో కమిటీతో సమావేశం అయ్యారు. సీట్ల కేటాయింపు గురించి అలయన్స్ కమిటీ కన్వీనర్ ముకుల్ వాస్నిక్ వివరించారు. మేనిఫెస్టో రూప కల్పన జరుగుతుందని.. సీట్ల కేటాయింపు ప్రక్రియ తుది దశకు చేరిందని పేర్కొన్నారు.

# కాళేశ్వరంపై విచారణ అనగానే వణుకు

(మొదటి పేజీ తరువాయి) ఎవరెవరి వాటా ఎంత? ప్రజాధనం ఎంత దుర్వినియోగమైందో కక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇంకా నెల కూడా కాలేదు..కనీసం 100 రోజులు సమయం ఇవ్వకుండా అప్పుడే 100 రోజుల్లో ప్రభుత్వం పడిపోతదని మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ ఏమి మాట్లాడుతున్నారో కొంచెం ఆలోచించి మాట్లాడితే బాగుంటదని మంత్రి సురేఖ హితవు పలికారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం పాటు ప్రజల సొమ్మును దోచుకుని, అడ్డంగా బలిసి.. తెలంగాణ ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కును బీఆర్ఎస్ నేతలు కోల్పోయాని చెప్పారు. ఉద్యమకారులను అన్యాయంగా బయటకు పంపింది ఎవరు, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. మహిళలపై దాడులు జరిగినప్పుడు గానీ, కొండగట్టు వద్ద జరిగిన ఘోర ప్రమాదం లో 63 మంది చనిపోతే స్పందించని నేతలకు ఇప్పుడు నోరు లేస్తుంది ఎందుకంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఏమైంది.. తెలంగాణకు దళితుడిని తొలి ముఖ్యమంత్రి చేస్తామని చెప్పిందెవరు ? రైతుల రుణమాఫీ ఇస్తామని ఎగ్గొట్టింది ఎవరో చెప్పాలని నిలదీసారు. తొమ్మిది న్నరేండ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. బీఆర్ఎస్ అహంకారంతో పరిపాలన అస్తవ్యస్త మైందన్నారు. అధికారం కోల్పోగానే ఇప్పుడు ప్రజలపై ప్రేమ, అనురాగాలు పుట్టుకొచ్చాయా. ప్రజల కోసం తొలిరోజు నుంచే పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటని మంత్రి



కొండా సురేఖ అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన అభయహస్తం గ్యారంటీ హామీలను అమలు చేస్తున్నాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మీ కుటుంబంలోని మహిళలనో, మీ పార్టీ మహిళా లీడర్లనో ఒక్కసారి ఆర్టీసీ బస్సులో ఒక్కసారి ప్రయాణం చేయాలని చెప్పండి. మా హామీలు అమలవుతున్నాయో లేదో తెలుస్తుంది. ప్రజలను లైన్లలో నిలబెట్టి.. ప్రతిరోజు ప్రజలను గోస పెడుతున్నమని మాట్లాడటం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం. గడీలు, ఫామ్ హౌజ్లో ఉన్న కేసీఆర్, కేటీఆర్‌కు ప్రజల బాధలు ఇప్పుడు కనిపిస్తున్నాయా అని మంత్రి కొండా సురేఖ ప్రశ్నించారు. వరంగల్ లో సెంట్రల్ జైల్ ను కూల్చి, హాస్పిటల్ ఎందుకు కట్టారు. హాస్పిటల్ మంచి వాతావరణంలో కట్టాలని సూచిస్తే తప్పుగా ప్రచారం చేశారు. ఆందోళనలు, ధర్నాలపై సైతం నిషేధం విధించి.. ధర్నా చౌక్‌ను ఎత్తేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్ కు దక్కుతుందని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే ప్రగతిభవన్ ఇనుప బారికేడ్లు తొలగించి ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజావాణి చేపట్టామన్నారు. శ్వేతపత్రాలతో ఎవరు భయపడుతున్నారు... ? తెలంగాణను అప్పుల పాలు చేసింది ఎవరు? కాంగ్రెస్ వస్తే పరిశ్రమలు పోతాయి.. కరెంటు పోతుందని మీరు చేసిన విష ప్రచారం ప్రజలు ఇంకా మరిచిపోలేదు అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగలు అని, అందుకే ఎన్నికల ప్రచారంలో బీజేపీని కేసీఆర్ విమర్శించలేదన్నారు. లిక్కర్ స్కామ్ ఎటు పోయింది? ఎవరు ఎవరితో అంట కాగారు? ప్రధాని మోదీని ఒక్క మాట అనేందుకు కేసీఆర్ భయపడ్డారు! ల్యాండ్ క్రూజర్ వెహికల్స్ 22 కొనుగోలు చేసి విజయవాడలో పెట్టింది నిజం కాదా? వీవీఐపీల భద్రత కోసం వాహనాలు కొనుగోలు చేయాలని కేబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకుంటే ప్రజలకు ఎందుకు చెప్పలేదు అని ఆమె ప్రశ్నించారు. బిఆర్ఎస్ అక్రమాలను వదిలేది లేదని హెచ్చరించారు.

# బిఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గవిభేదాలు

## తాండూరుపై సమీక్షలో పట్నం,పైలట్ వర్గాల ఘర్షణ

**హైదరాబాద్,జనవరి 5 (సమ సమాజం):** బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించిన వేళ పార్టీలో విభేదాలు భగ్గుమంటున్నాయి. తాజాగా తాండూరుకు సంబంధించి నేతల మధ్య రచ్చ సాగింది. ఆయా జిల్లాలకు సంబంధించిన ఎంపీ స్థానాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ భవన్‌లో చేవెళ్ల లోక్‌సభ కు సంబంధించిన సన్నాహక సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు సమావేశానికి హాజరయ్యారు. ఒక్కో నియోజకవర్గం నుంచి 100 మందిని ఆహ్వానించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరులో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెంది కాంగ్రెస్ గెలచింది. అప్పటి నుంచి పట్నం మహేందర్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డికి సంబంధించిన రెండు వర్గాలు ఒకరిపై ఒకరు అజమాయిషి చెలాయిస్తున్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలకు పార్టీ కేడర్‌ను సమాయత్తం చేసి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడంపై సమావేశంలో చర్చిస్తున్న సమయంలో తాండూర్ బీఆర్ఎస్ వర్గపోరు మరో మరోసారి భయటపడింది. కేటీఆర్, హరీష్‌రావు మరికొంతమంది సీనియర్ నాయకుల అధ్యక్షతన జరుగుతున్న సమీక్షా సమావేశంలో తాండూర్ నియోజకవర్గ నాయకుల మధ్య వివాదం చెలరేగింది. మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సమావేశంలో మాట్లాడుతుండగా ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ని పట్నం మహేందర్‌రెడ్డి భ్రష్టు పట్టించారని...మొన్నటి ఎన్నికల్లో పట్నం మహేందర్‌రెడ్డి అనుచరులు పార్టీకి అనుకూలంగా పనిచేయకపోవడంతోనే పైలెట్ రోహిత్‌రెడ్డి ఓడిపోయారని విమర్శించారు. దీంతో అక్కడే ఉన్న పట్నం మహేందర్‌రెడ్డి వర్గీయులు ÷లైట్ రోహిత్‌రెడ్డి అనుచరులతో వాగ్వాదానికి దిగారు. దీంతో సమావేశం రసాభాసగా మారింది. అదే సమయంలో పట్నం, పైలట్ మధ్య మాట మాట పెరిగి బాహాబాహీకి దిగారు.

Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU*, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA,
Printed at *Panidhar PUBLICATIONS.* Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, ***Editor: GOSUKONDA PRUDHVIRAJU***,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in